# అడల్ట్స్ ఓన్లీ కథ

## జె.సునీల్

## క్షణికం

నీలిమ స్నానం చేసి బెడ్‌రూమ్‌లోకొచ్చి బట్టలు మార్చుకుంటోంది.

అప్పుడే ఫోన్ మ్రోగింది.

ఆమె చీర చుట్టుకోవటం ఇంకా పూర్తి కాలేదు. ఫోన్‌లో అవతలివైపు వున్నది రామ్మోహన్ అని ఆమెకు తెలుసు. అందుకే కుచ్చెళ్ళు కట్టుకోవడం మానేసి, అలాగే బెడ్‌మీద బోర్లాపడుకుని ఫోన్ లిఫ్ట్ చేసింది

''హలో..!''

''హాయ్ నీలూ ఏం చేస్తున్నావ్?''

ఆమె నవ్వాక చెప్పింది ''ఇప్పుడే బాత్‌రూమ్‌లో నుండి ఇవతలకొచ్చాను. బట్టలు మార్చుకుంటూ వుంటే నీ ఫోన్ వచ్చింది. ఆ పనిని మధ్యలోనే ఆపేసి, నీ ఫోన్ లిఫ్ట్ చేసాను''

''వాహ్! వండ్రఫుల్..బట్టలు మార్చుకోవడం ఎంతవరకూ వచ్చిందేంటి?''

''లంగా కట్టుకున్నాను. జాకెట్ వేసుకున్నాను. ఇక చీర కట్టుకోవటమే మిగిలి వుంది''

''బ్యాడ్‌లక్! మరో నిముషం ముందే ఫోన్ చేసి వుంటే బాగుండేదేమో?''

అతడు అలా ఎందుకన్నాడో ఆమెకు అర్థమయింది. ఐనా 'రొమాంటిక్ ఫీలింగ్'ని అర్థం చేసుకోవటం కన్నా, అడిగి తెలుసుకోవటంలో థ్రిల్ వుంది. ''ఎందుకూ?'' అంది అందుకే!

''అప్పటికి బట్టలు కట్టుకోవటం అప్పుడే మొదలయి వుండదు కదా? సో! వంటిమీద బట్టల్లేకుండా బెడ్ మీద వాలి నాతో, ఫోన్‌లో మాట్లాడుతున్నావని తెలిస్తే..మనిద్దరికీ మధ్య వీడియో ఫోన్ వుండి వుంటే మరింతా బాగుండేదేమో''

అతడు ఫోన్‌లో చెప్పిన మాటలు కనుల ముందు దృశ్యంలా కదలాడడంతో ఆమెకు తనువులో తపన రగులుకున్నట్టయ్యింది. ఐనా స్త్రీ సహజమైన సిగ్గును ప్రదర్శిస్తూ ''అబ్బా! ఆశ, వడ, దోశ, అప్పడం..'' అంటూ ఫోన్‌లో అతడిని ఉడికించింది.

''సర్లే! వీడియోలో చూడలేని అందాలు ఒరిజినల్గా చూడడానికి వస్తున్నా కాసుకో'' అనేసి ఫోన్ పెట్టేసాడు రామ్మోహన్.

నీలిమ కూడా నవ్వుకుంటూనే ఫోన్ పెట్టేసి, జారిన చీరను అందుకుంది.

అర్థగంట తర్వాత కాలింగ్‌బెల్ మోగింది.

నీలిమ తలుపు తీసింది.

''హాయ్!''


''అప్పుడే ఆఫీస్ అయిపోయిందా?''

రామ్మోహన్ ఇంటి లోపలికి వచ్చి, తలుపు గడియవేసాడు. చేతిలోని బ్రీఫ్‌కేస్ సోఫా మీదకు విసిరి, వెనుక నుండి ఆమె నడుమును చుట్టేసాడు. ఆమె మెడ వంపులో తలదాచుకుని ''ఎప్పుడెప్పుడు ఆఫీసు అయిపోతుందా అని ఆరాటపడి, ఆత్రంగా ఇంటికొస్తే అప్పుడే ఆఫీస్ అయిపోయిందా అని ప్రశ్నిస్తావేంటి'' గొణిగాడు.

''ఆఫీసునుంచి ఇంటికొచ్చాక, మీరు చేసే ఒకే ఒక పని ఏమిటో గుర్తుకొచ్చాక, అలా అడగాలనిపించింది''

అతడు ఆమెను మరింత దగ్గరకు లాక్కుంటూ పలికాడు ''కొత్తగా పెళ్ళయిన కోడె వయసు జంట, కొన్నాళ్ళ వరకయినా నిదురే పోరాదంట- అన్నాడో కవి. అలాంటిది నేనెంతో త్యాగం చేసి, మనసు చంపుకుని ఆఫీసుకెళుతున్నాను''

భర్త తనువు స్పర్శకు, అతడి చేతులు చేసే అల్లరికి ఆమెలో అలజడి మొదలయింది. మరికాసేపు అలాగే వుంటే ఏం జరిగి వుండేదో ఏమో గానీ నీలిమ చప్పున అతడిని వది



లించుకుని దూరంగా జరిగింది. ''మీతో వచ్చిన గొడవే ఇది. కొద్దిసేపయినా ఊరుకోరు కదా? ముందెళ్ళి స్నానం చేసి రండి''

''రెండోసారి స్నానం చేయడం నా వల్లకాదు''

''రెండోసారి ఏంటి?''

''ఇప్పుడు స్నానం చేసి వచ్చాక, మరో గంట తర్వాత మళ్ళీ స్నానం చేయాలి కదా?''

''ఈరోజు రాత్రివరకూ నో ఛాన్స్'' ఆమె అందంగా నవ్వింది.

అతడు బుంగమూతి పెట్టాడు. ''రాత్రి వరకా?'' అని ఆగి ''రాత్రి వరకూ ఆగలేను ఇప్పుడెలా?'' అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

కొద్ది క్షణాలు మౌనం తర్వాత అప్పుడే తోచినట్టు ''పోనీ సినిమా కెళ్దామా?'' ప్రపోజ్ చేసాడు.

''సినిమాహాల్లో చిలిపిపనులు చేయనంటేనే నేను మీతో వస్తాను''

''ష్యూర్..ష్యూర్..థియేటర్‌లో చేతులు కట్టేసుకుని వుంటాను. సరేనా?''

''ఐతే సరే''

రామ్మోహన్ బెడ్‌రూమ్‌లోకి నడిచాడు. మరో పావుగంటకే స్నానం గట్రా ముగించుకుని రెడీ అయ్యాడు. ఇంటి ముందున్న బైక్ స్టార్టయింది.

పది నిముషాల్లో థియేటర్‌లోకి చేరుకున్నారు. నీలిమ కౌంటర్ దగ్గరకెళ్ళి టిక్కెట్స్ తీసుకొచ్చింది. ఇద్దరూ పదడుగులు ముందుకేసాక వినిపించింది ''హలో నీలిమా!''

నీలిమ అదిరిపడి వెనక్కి తిరిగి చూసింది. రామ్మోహన్ కూడా తలతిప్పాడు.

ఎదురుగా-పాతికేళ్ళ అందమైన యువకుడు నిలబడి వున్నాడు. అతడు నవ్వుతూ నీలిమనే చూస్తున్నాడు.

ఆ క్షణం నీలిమలో కదలాడిన కంగారు రామ్మోహన్ దృష్టిని దాటిపోలేదు.

''హాయ్!..వాటే సర్‌ప్రయిజ్! నిన్ను.. మిమ్మల్ని ఇక్కడ, ఈ సినిమా హాల్లో అస్సలు ఎక్స్‌పెక్ట్ చేయలేదు'' అతడు చాలా హుషారుగా అన్నాడు.

నీలిమ నవ్వుతూ, ఇబ్బందిగా ముఖం పెట్టిందే తప్ప మాట్లాడలేదు.

''అవునూ! ఇంతకీ మీవారనుకుంటాను?''

''ఆ..! ఆ..!'' అప్పుడే నోరు విప్పింది నీలిమ. ''మావారు.. ఇతడు నిరంజన్..వైజాగ్‌లో నేను జాబ్ చేసేటప్పుడు నా కొలీగ్'' పరిచయం చేసింది.

నిరంజన్ చెయ్యి సాచి ''హలో'' అన్నాడు.

రామ్మోహన్ చెయ్యి కలిపి ''హలో..'' అన్నాక కాసేపాగాక పలికాడు. ''మీ కొలీగ్‌ని థియేటర్‌లో ఇలా కలుస్తారని అసలు ఊహించలేదనుకుంటానూ?''

అతడు తడబడ్డాడు. ''ఆ!.. ఆ..అవునవును నీలిమ.. సారీ! నీలిమగారిని ఇక్కడ ఇలా కలుస్తానని అసలు అనుకోలేదు''

''కలవాలని అనుకోకుండానే కలిసారుగా..ఇక ఆలస్యమెందుకు? కలిసి సినిమా చూద్దాం..రండి థియేటర్‌లోకి వెళ్దాం''

అప్పటికే అతడు టిక్కెట్ తీసుకుని వుండడంతో వారిని ఫాలో అయ్యాడు. ముగ్గురూ థియేటర్ లోపలికి వెళ్ళారు.

నీలిమ తన పక్కన కూర్చోబోతుంటే, రామ్మోహన్ ఆమెను తామిద్దరికీ మధ్యన కూర్చునేలా చేసి చెప్పాడు. ''చాలాకాలం తర్వాత మీరిద్దరూ కలిసారు. ఏవైనా మాట్లాడుకుంటారేమో. నేనే పక్కన కూర్చుంటానులే''

భర్త ప్రవర్తన నీలిమకు చాలా ఇబ్బందిగా అనిపిస్తే, నిరంజన్‌కి అతడలా అనడం ఏదో తెలియని ఇబ్బందికరభావం మనసులో కదలాడింది.

వాళ్ళిద్దరి ఫీలింగ్స్ పట్టించుకోకుండా, సినిమా స్టార్ట్ కాగానే అందులో లీనమైపోయాడు రామ్మోహన్.

ఇంటర్వెల్‌లో కూడా అతడు నిరంజన్‌ని సీట్లోనుండి కదలనివ్వలేదు ''అరే! క్లోజ్‌ఫ్రెండ్స్ చాలా కాలం తర్వాత కలిసారు. మీరిద్దరూ మాట్లాడుకుంటూ వుండండి. నేవెళ్ళి కూల్‌డ్రింక్స్ పట్టుకొస్తాను''

తామిద్దరినీ అలా వదిలి అతడు వెళ్ళిపోతుంటే నిరంజన్‌కే ఏదో అనిపించిందేమో ''భలేవారే! చాలాకాలం తర్వాత కలిసినా అంతగా మాట్లాడుకోవలసిన విషయాలేముంటాయ్..పదండి, నేనూ వస్తాను'' అన్నాడు.

వాళ్ళిద్దరూ కదలడంతో నీలిమ కూడా రిలాక్స్‌డ్‌గా ఫీలయ్యి, సీట్లోంచి లేచింది.

కూల్‌డ్రింక్ తాగి తిరిగి థియేటర్‌లోకి రాగానే రామ్మోహన్ నీలిమ చెవిలో గొణిగాడు.

''సారీ నీలూ! థియేటర్‌లో నా చేతులకు పని చెప్పాలనుకుని వచ్చాను. కానీ నీ ఫ్రెండ్ పక్కనున్నప్పుడు చిలిపిపనులు చేయడం బాగుండదని అతికష్టం మీద చేతుల్ని కట్టేసుకుంటున్నాను''

నీలిమ మాట్లాడలేదు. అసలు ఇద్దరిమధ్యా తను అలా కూర్చోవడమే కాదు రామ్మోహన్, నిరంజ

## నేనెంతో రుణపడివున్నా!

కేరళ కుట్టి ప్రియమణి ఇప్పుడు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ అయింది. 'పెళ్లయిన కొత్తలో' సినిమాతో రెండోసారి తెలుగుతెరకి పరిచయం అయిన ప్రియమణి ఆ సినిమా విజయంతో సక్సెస్‌ఫుల్ హీరోయినయింది. ఆమె తొలి చిత్రం 'ఎవరే అతగాడు' (నిర్మాణ కె.ఎస్.రామారావు కుమారుడు వల్లభ హీరో) పరాజయం కావడంతో ప్రియమణిని ఎవరూ పట్టించుకోలేదు. మళ్లీ కొంత గ్యాప్ తర్వాత ఇప్పుడు ఆమెకి 'పెళ్లయిన కొత్తలో' కలిసొచ్చింది. దీంతో ఆమెకిప్పుడు ఇటు తెలుగులోనే కాకుండా తమిళంలో కూడా అవకాశాలు వచ్చిపడుతున్నాయి. అందుకనే తను తెలుగు చిత్రసీమకి ఎంతో రుణపడివుంటాను అంటోంది ప్రియమణి. గుడ్‌గాళ్!



## మరో మంచి చాన్స్

**విజయవంతమైన చిత్రాల్లో నటించినా కూడా సదాకి రావాల్సినంత గుర్తింపు రాలేదేమో అనిపిస్తుంది. అయితే ఇటీవలే తమిళంలో మంచి అవకాశాలు వస్తున్నాయి. అలాగే తెలుగులోనూ ప్రస్తుతం 'క్లాస్‌మేట్స్' చిత్రంలో నటిస్తోంది. దీంతోపాటు మెగాస్టార్ చిరంజీవి సినిమా 'శంకర్‌దాదా జిందాబాద్' సినిమాలో ఓ ముఖ్యపాత్ర పోషిస్తోంది సదా. అఫ్‌కోర్స్, హీరోయిన్ చాన్స్ కాకపోయినా చిరంజీవి సినిమాలో నటించడం అంటే మంచి అవకాశంగానే ఏ హీరోయినయినా భావిస్తుంది కదా! ఈ సినిమా హిందీ వెర్షన్ 'లగే రహో మున్నాభాయ్'లో దియామీర్జా పోషించిన పాత్రని తెలుగులో సదా ధరిస్తోంది.**

న్‌తో అంత క్లోజ్‌గా మూవ్ కావటమూ ఆమెకిష్టం లేదు.

అసలు నిరంజన్ యాధృచ్ఛికంగా థియేటర్‌లో కలిసాడా? లేక ఇంటి దగ్గర నుండి వెంటాడి వచ్చి పలకరించాడా?

ఏదేమయినా రామ్మోహన్‌తో అతడికి ఏర్పడిన పరిచయం ఎక్కడివరకూ వెళ్తుందో?

ఏదో తెలియని భయం మనసంతా ఆవరించింది.

ఆ భయంతోపాటే నిరంజన్‌తో జరిగిన అనుభవాలూ గుర్తుకొచ్చాయి.

★ ★ ★

'ఉద్యోగం పురుష లక్షణం' ఒకప్పుడు. చదువయ్యాక ఇంట్లో కూర్చోకుండా ఏదో ఉద్యోగంలో చేరడం అమ్మాయిలకు ఇప్పుడు కొత్తగా వచ్చిన అలవాటు.

అలా బి.కామ్. పూర్తికాగానే ఓ ప్రైవేట్ కంపెనీలో అసిస్టెంట్ అకౌంటెంట్‌గా ఉద్యోగంలో చేరిపోయింది నీలిమ.

ఆమె చదివింది ఉమెన్స్ కాలేజ్! ఇరుగుపొరుగు కుర్రాళ్ళతో పరిచయాలు పెంచుకుని బోయ్‌ఫ్రెండ్స్‌గా మార్చుకునేంత ఫాస్ట్ క్యారెక్టర్ కూడా కాదు తనది.

అలాంటి ఆమె ఉద్యోగంలో చేరాక మగాళ్ళ మధ్య పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే తనది ఇరవై ఏళ్ళ వయసు. అందులోనూ కళ్ళు విప్పార్చి చూడాలనిపించేంత సొగసు.

అందుకే కాబోలు ఆఫీసులో చేరిన నిముషం నుండి చాలామంది మగాళ్ళ కళ్ళు తన చుట్టే తిరగడం ఆమె గమనించింది. అలా గమనించే వ్యక్తులలో నిరంజన్ కూడా వున్నాడు.

నిరంజన్ అకౌంట్స్ ఆఫీసర్. అతడికి ఇంకా పెళ్ళి కాలేదు. మనిషి చూడ చక్కగా వుంటాడు. మంచి ఉద్యోగమే చేస్తున్నాడు.

ఆ అభిప్రాయమే కాకపోవచ్చుగానీ, తను అతడికే అసిస్టెంట్‌గా వుండడం వల్లనేమో ఎక్కువగా మాట్లాడుకుంటూ వుండడమూ ఒక కారణమేమో ఏదో తెలియని అభిమానం అతడి మీద ఏర్పడింది. ఆ అభిమానంతోనే ఒకటి రెండు సార్లు అతడు రెస్టారెంట్‌కి కాఫీ పేరుతో ఆహ్వానిస్తే వెళ్ళింది. కాఫీ దగ్గర మొదలైన కబుర్లు పార్కుల్లోనూ కంటిన్యూ అయ్యాయి.

ఓరోజు అతడు పార్కు నుండి తిన్నగా ఓ ఇంటి ముందుకు తీసుకెళ్ళి బైక్‌ని ఆపాడు. ''రా నీలిమా లోపలికి వెళ్దాం'' అన్నాడు.

''ఈ ఇల్లు ఎవరిది?'' అడిగింది నీలిమ.

''ఓ ఫ్రెండ్‌ది. తను ఫ్యామిలీతో కలసి ఊరెళుతున్నాడని తెలిసి, ఇంటి తాళాలు తీసుకున్నాను''

''ఎందుకు?''

అతడు సమాధానం చెప్పడానికి కాస్త తడబడ్డాడు. ''అది..అది..కాసేపు ఇక్కడ కూడా కూర్చుని మాట్లాడుకుందామని..'' నసిగాడు.

ఆమెకేదో అనుమానం కలిగింది. ఒకవేళ పరిస్థితి విషమిస్తే అప్పుడు చూసుకోవచ్చులే అనుకుంటూ అతడి వెంట ఇంట్లోకి నడిచింది.

ఇద్దరూ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకుంటున్నప్పుడు అతడు కాసేపు బుద్ధిగానే వున్నాడు. ఆ తర్వాతే నెమ్మదిగా ఆమె భుజం మీద చెయ్యేసాడు.

ఎంతయినా తొలిసారి పురుషస్పర్శ నరాలన్నీ జివ్వుమనేలా చేస్తోంది. ఆ క్షణం ఆమెకు అతడి చెయ్యి తోసేయాలనే వుంది. కానీ వయసు ఒప్పుకోవడం లేదు.



తను చెయ్యి వేసినా ఆమె అభ్యంతరం చెప్పకపోవడంతో మరికాస్త దగ్గరగా జరిగాడు. మెల్లగా ముఖం వంచి మెడవంపులో ముద్దు పెట్టాడు.

ఆమెకు వంట్లోని రక్తమంతా వేడివేడిగా పరుగెత్తింది. కాలం ఆగిపోయిందో లేక మెదడు పనిచేయని స్థితికి చేరుకుందో అర్థంకాని స్థితి.

నీలిమ స్థితిని, పరిస్థితిని అర్థం చేసుకున్నాక, అతడిక ఆగదలచుకోలేదు. ఓ చెయ్యి ఆమె నడుము చుట్టూ పోనిచ్చి దగ్గరగా లాక్కునే ప్రయత్నం చేస్తూనే మరో చెయ్యి ఆమె మెడ చుట్టూ వేసాడు.

ఏదో జరగబోతోందని అర్థమవుతూనే వుంది. అది జరగకూడనిదేనని మనసు హెచ్చరిస్తోంది. కానీ ఏం చేయడానికైనా శరీరంలోని ఏ అవయవమూ సహకరించడం లేదు.

అప్పటికే అతడి ముఖం మరికాస్త పైకి లేచి పెదవులను, పెదవులతో కలిపే ప్రయత్నం చేస్తున్నప్పుడే, మెడ చుట్టూ వున్న చెయ్యి నెమ్మదిగా కిందికి జారి వయసు పొంగుల ఎత్తుపల్లాలను తడివి చూసే కార్యక్రమం ప్రారంభించింది. మరి నడుము చుట్టూ వున్న మరో చెయ్యి మాత్రం వూరుకుంటుందా? అది నడుము చుట్టు కొలతలు చూస్తూనే గట్టి రాపిడితో వంట్లో వేడి పుట్టించాలని తాపత్రయపడిపోతోంది.

మరొక్క సెకను..మరొక్క సెకను ఆగితే పెద వులను పెదవులు కలిసి వుండేవి. అదే జరిగితే అసలు విచక్షణాజ్ఞానమే కోల్పోయి వుండేదేమో! అప్పుడేం జరిగి వుండేదో..ఊహించడం సుల భమే!

సహజసిద్ధమైన కట్టుబాట్ల తాలూకూ విచ క్షణ ఒక్కసారిగా మేల్కొంది. ఆమె చప్పున అత డిని తోసేసింది.

పక్కనున్న సోఫా మీద పడిన అతడు ఆమెకేసి అదోలా చూసాడు.

ఆమె తన బట్టలను, చెరిగిన జుట్టు సర్దు కుంటూ ''సారీ..సారీ..నాకిష్టంలేదు''

అతడు మరోసారి ఆమె భుజం మీద చెయ్యి వేయడానికి ప్రయత్నిస్తూ ''ఇంత దూరం వచ్చాక, ఇప్పుడు..ఇప్పుడు నీకేమయ్యింది'' అడి గాడు.

''తెలియదు..ఇప్పుడు నాకిష్టం లేదు... అంతే..'' అంటూ పరుగులాంటి నడ కతో ఆ ఇంట్లోంచి బయటకు నడిచింది.

మర్నాడు తను ఆఫీసుకి వెళ్ళలేదు.

రెండోరోజు తన తండ్రి చెప్పాడు. ''నీలిమా! నువ్వీరోజు నుండే ఉద్యోగానికి రిజైన్ చేయడం మంచిదేమో''

''ఎందుకు డాడీ?''

''పెళ్ళి చూపులకొచ్చిన హైదరాబాద్ వాళ్ళకు నువ్వు నచ్చావట. ముహూర్తాలు ఎప్పుడు పెట్టు కుందాం? అంటూ ఫోన్ చేసారు. రేపటి నుండి పెళ్ళి పనులు మొదలవుతాయి కాబట్టి ఉద్యోగం మానేయడమే మంచిది''

ఉద్యోగానికి రిజైన్ చేస్తూ లెటర్ తండ్రి ద్వారానే పంపించింది ఆమె.

★ ★ ★

ఆ రోజు అలా విడిపోయాక నిరంజన్ ఇప్పుడే కనిపించడం!

''ఏయ్ నీలిమా! ఏమాలోచిస్తున్నావ్? సినిమా అయిపోయి చాలాసేపయ్యింది..సీట్లో నుంచి లే''

నీలిమ ఉలిక్కిపడింది. అటు చూస్తే జనమంతా సీట్లలో నుండి లేచి థియేటర్‌లో నుండి బయ టకు నడుస్తున్నారు. ఆమె అదిరిపా టున లేచి నిలబడుతూ చూస్తే నిరంజన్ తన ముందే నిలబడి వున్నాడు.

ఆమె మనసులో అదే ఫీలింగ్..భయం! 'నిరంజన్ ఇక్క డికి వచ్చాడంటే తనను ఏదో విధంగా వేధించబోతున్నాడా? మరి రామ్మోహన్ కూడా అతడికి వంత పాడుతున్నట్టు అలా ప్రవర్తించట మేమిటి?'

నీలిమకు నిరంజన్ మీదకన్నా భర్త మీదనే ఎక్కువ కోపమొస్తోంది.

ముగ్గురూ థియేటర్ నుండి బయటపడ్డాక రామ్మోహన్ నిరంజన్ ఎదురుగా నిలబడి చేతిలో చెయ్యి కలిపి చెప్పాడు. ''స్నేహమంటే నేను ప్రాణ మిస్తాను. మా నీలిమ కూడా అంతేనను కుంటా..సో! వీలయితే రేపు రాత్రికి మా ఇంటికి డిన్నర్‌కి రండి''

అతడు కాస్త తడబడుతూ ''లే..లేదు..వేరే పనులున్నాయ్'' అన్నాడు.

''పోనీ వైజాగ్‌లో మీ అడ్రస్ ఇవ్వండి. సంక్రాంతికి ఎలాగూ అక్కడికి వస్తున్నాం. నేనూ, మీ ఫ్రెండ్ కలసి మీ ఇంటికి భోజనానికి వస్తాం''

నిరంజన్ తప్పదన్నట్టుగా జేబులోనుండి విజి టింగ్ కార్డ్ తీసి అందిస్తూ ''మీరు వైజాగ్ వస్తే తప్పక కలవండి'' అంటూనే నీలిమకేసి ఇబ్బం దిగా చూసాడు.

''అలాగే'' చెప్పాడు రామ్మోహన్.

''వెళ్ళొస్తానండీ'' నిరంజన్ వెళ్ళిపోయాడు.

వాళ్ళిద్దరూ పక్కనే వున్న రెస్టారెంట్‌లో భోంచేసి ఇంటికి చేరుకున్నారు.

బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించాక అతడు ఆమె నడుము చుట్టూ చేతులేసి కళ్ళెగరేస్తూ అడిగాడు. ''మేడమ్‌కి మూడ్ బాగోలేనట్టుంది''

అప్పటివరకూ మనసులో దాచుకున్న కోపాన్ని కక్కేసింది నీలిమ. ''మీరు..మీరు..ప్రవర్తించిన తీరు ఏమీ బాగోలేదు''

అతడు ఆమె నడుమును వదల్లేదు..''అంటే అతడిని ఘన మధ్య కూర్చోపెట్టడం, ఇంటికి డిన్నర్‌కి ఇన్వయిట్ చేయడం, అతడింటికి వస్తా నని ప్రామిస్ చేయడం..ఇవి..ఇవేనీ నీకు నచ్చ లేదా?''

''నచ్చలేదు'' ఆమె వెంటనే చెప్పింది.

అప్పుడే అతడు ఆమె నడుమును వదిలేసాడు. కిటికీ దగ్గరగా నడిచి ఆకాశంలోకి చూపులు సారించి చెప్పాడు. ''నీకు నచ్చిందో, నచ్చ లేదో..అది తప్పో, ఒప్పో నాకు తెలియదు. కానీ అతడిని చూడగానే నీ కళ్ళల్లో ఏదో తెలియని భయం చూసాను నేను. కొలీగ్‌ని చూస్తే ఇబ్బంది పడొచ్చుగానీ, భయపడవలసిన పనిలేదు. నీలోని భయం చూసాక, కారణం ఏదయినా, ముందు నీలో భయం తగ్గించాలనుకున్నాను. ఒక వ్యక్తికి దూరంగా వుండే కొద్దీ భయం పెరుగుతుంది. మన భయాన్ని ఆసరాగా తీసుకుని అవతలి వ్యక్తి మరింత పేట్రేగిపోవచ్చు. అందుకే అతడే షాక్ తినేలా ప్రవర్తించాను. అతడి ఇంటికే మనం వస్తు న్నామని చెప్పడం ద్వారా 'ఫ్యామిలీ రిలేషన్' పెంచుకోబోతున్నాం, వెధవ్వేషాలు వేయవద్దని ఇన్ డైరెక్ట్‌గా హెచ్చరించడం..మరి నేనలా చేయడం తప్పనిపిస్తే..ఐయామ్ సారీ''

నీలిమ మనసులో అప్పటివరకూ వున్న కోపం ఒక్కసారిగా ఎగిరిపోవడమే కాదు, అతడి మహో న్నత వ్యక్తిత్వం ముందు తను నలుసులా అని పించి, మనసు కదిలిపోయింది.

ఇక క్షణం కూడా అతడికి దూరంగా వుండలే నట్టు ఒక్క అంగలో వెళ్ళి వెనుక నుండి వాటేసు కుంది. 'తన గురించి అంత జాగ్రత్తగా ఆలోచించే భర్త ముందు ఏదీ దాచుకోవలసిన అవసరం లేదని పించింది' అందుకే ఒకనాటి విషయం అతడికి క్లుప్తంగా చెప్పింది.

అంతా విన్నాక రామ్మోహన్ ఆమెకు అభిము ఖంగా తిరిగాడు. ''చూడు నీలిమా! పెళ్ళికి ముందు సెక్స్ తప్పా-ఒప్పా-అని చర్చించుకునే కాలంలో మనం వున్నాం. అది తప్పో ఒప్పో చెప్పే స్థాయి నాకు లేదుగానీ, పెళ్ళికి ముందు స్త్రీపురు షుల పరిచయాలు అప్పుడప్పుడు ఇలాంటి ఇబ్బం దికర పరిస్థితులకూ దారి తీస్తాయన్నది మాత్రం ఎంతోమందికి అనుభవంలోకి వచ్చే విషయం. కానీ అందరికీ నాలా అర్థం చేసుకుని భార్యను కాపాడుకునే ప్రయత్నం చేసే భర్త వుంటాడనీ చెప్పలేం...ఏదేమైనా పెళ్ళికి ముందు మగవాళ్ళతో ఏకాంతాలు ప్రమాదకరం అనే చెప్పాలి''

''ఆ విషయం నాకిప్పుడే అర్థమైంది. నా భర్త గొప్పతనమూ తెలిసివచ్చింది. అందుకే...'' ఆమె అతడి పెదవులను తన పెదవులతో కప్పేసింది.

ఆ ముద్దును చెదరనివ్వకుండానే అతడు ఆమెను అలాగే గాల్లోకి లేపి, బెడ్ దగ్గరకు తీసుకెళ్ళాడు.

చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ తర్వాత కలిసే 'కలయిక' ఎంత మధురంగా వుంటుందో వాళ్ళిద్దరికీ తెలిసిరాసా గింది.

☆

